


సాయంకాలం ఆరు దాటింది. అప్పుడే సూర్యుడు పశ్చిమ దిశన ఎర్రగా మండి అరేబియా సముద్రంలోకి పోవడానికి సిద్ధంగావున్నాడు.

బరంపురం రైల్వే స్టేషనులో భువనేశ్వర్ నుండి. బొంబాయి వెళ్లే కోణార్క్ ఎక్స్‌ప్రెస్ ఒకటవ నెంబరు ప్లాట్‌ఫారం వద్ద ఆగింది.

ఎక్కేవాళ్లు, దిగేవాళ్లతోబాటు ప్లాట్‌ఫారంలో 'టీ' అమ్మేవారు, వీలర్సు ప్రయాణీకులను ట్రయిను ఎక్కించడానికి వచ్చినవారు, చాలా సందడిగా వున్నారు. పార్సెల్సు లోడ్ చేస్తున్న గార్డు తన పని ముగించాడు.

ఇంజనులో ఉన్న డ్రైవరు సత్తిబాబు అప్పుడే టీ త్రాగి గ్లాసు అందించాడు టీ కుర్రవాడికి, పుస్తకాల షాపుకు వెళ్ళి వచ్చిన అతని , అసిస్టెంటు, సీతారాం అతనితో అన్నాడు, "మా సిస్టర్ పిల్లలు వచ్చారుసార్. స్లీపర్ క్లాసులో ఎక్కించాను. రిజర్వేషను దొరికింది" అన్నాడు.

అతను లేత నీలం రంగు యూనిఫాంలో ఉన్నాడు. కాళ్లకు నల్లని బూట్లు నిగనిగా మెరుస్తున్నాయి. షర్టు జేబులో పర్సు, మరో ఫేంటు జేబులో టార్చ్‌లైటు ఉన్నాయి.

అప్పుడే సిగ్నల్ ఇచ్చారు.

ప్లాటు ఫారంలో అలజడి ప్రారంభమయింది.

సత్తిబాబు ఇంజను స్టార్టు చేసి చుట్టూ చూశాడు.

ఆకాశమంతా మేఘావృతమై వుంది. చల్లని గాలి వీస్తోంది. ట్రయిను వేగాన్ని అందుకుంది.

అసిస్టెంటు పచ్చ జెండా వూపుతుంటే అతను స్పీడో మీటరు చూసాడు. స్పీడు పెంచాడు.

'ఎనభై కిలో మీటర్ల స్పీడులో వుంది ట్రయిను'

మరో ఐదు నిమిషాలలో బరంపురం పరిసరాలు దాటింది. అయినా డ్రైవరు సత్తిబాబు మనసు పరిపరి విధాలుగా పోతోంది. ఎందుకంటే అతను ఎంతవేగంగా విశాఖపట్నం చేరాలా? అని చూస్తున్నాడు.

'తర్వాత వంద కిలో మీటర్ల వేగానికి

దసరా శెలవులు ఇవ్వడం వలన ట్రయిన్సు అన్నీ చాలా రష్‌గా వున్నాయి.

మొత్తం అన్ని బోగీలలో వున్న వారందరిని కలిపితే వెయ్యి, పన్నెండు వందల మంది ఉంటారు. జనరల్ బోగిలో ఖాళీ లేక, స్లీపరు క్లాసులో ఎక్కినవారు తలుపుల దగ్గర త్రొక్కిసలాడుతున్నారు.

'దూరంగా ఏదో పల్లెటూరు కన్పిస్తోంది.' రైల్వే గేటు దగ్గర క్రాసింగులో ట్రయిను స్లో చేశాడు.

కాషను ఆర్డరు చూసుకుంటూ ట్రయిను నడపడం అతను ముప్పయి సంవత్సరముల నుండి చేస్తున్నపనే!

మొదట ఫైర్‌మెన్‌గా రైల్వేలో జాయిన్ అయ్యాడు. ఎన్నో సంవత్సరాలు బొగ్గులు కొట్టాడు. తర్వాత పది సంవత్సరాలకు అసిస్టెంటు డ్రైవరు అయ్యాడు. మరో రెండు సంవత్సరాలలో డ్రైవరు అయ్యాడు సత్తిబాబు.

ట్రయిను ఇచ్ఛాపురం బోర్డరుకు దగ్గరగా వచ్చింది. అప్పుడే చిన్న చిన్న జల్లులు పడనారంభించాయి. ఆకాశమంతా నల్లని మేఘాలు కమ్మి ఉన్నాయి. సడన్‌గా గాలి వీచడం ప్రారంభమయింది. గాలి వేగం బాగా పెరుగుతోంది.

'తుఫానులా ఉంది సార్!' అన్నాడు సీతారాం. బయట చిన్న చిన్న చినుకులు పడుతున్నాయి.

పెద్ద చెట్లు తలలు వంచుకున్నాయి. గాలికి కొన్ని నేలను తాకుతున్నాయి.



సీతారాం ఇంజను కిటికి వేసేశాడు. గంటకు నూట ఏభై కిలో మీటర్ల వేగంతో గాలి వీస్తోంది.

ఉదయం లేవగానే రేడియో విన్నాడు. గాని ఇంత వేగంగా తుఫాను గాలి వస్తుందని చెప్పలేదు. కొద్దిపాటి గాలి అని చెప్పారు రేడియోలో. గాని ఇది పెనుగాలి!

తన ఇరవై సంవత్సరాల సర్వీసులో ఇలాంటి పెనుగాలి ఒక్కసారి చూసాడు సీతారాం!

గాలి బాగా వేగం పుంజుకుంది!

నౌపాడ ఏరియా వంశధార నదికి వరదలు వచ్చి ఈస్టుకోస్టు ఎక్స్‌ప్రెస్ ఆగిపోయింది. అప్పుడు ట్రయిను అంతా ఖాళీ అయింది. ఎంతో మంది వరదలకు కొట్టుకు పోయారు!

డ్రైవరు నైపుణ్యంగానే ట్రయిను ఆపేశాడు. లేకపోతే రైల్వే బోగీలన్నీ వరదలో కొట్టుకుపోయి ఉండేవి.

## వేశ్యగా శిల్పాశెట్టి

'చాందినీ బార్'లో టబూ వేశ్యగా నటించినప్పటినుండి వేశ్య పాత్రలపై హీరోయిన్లు మక్కువ చూపించడం మొదలుపెట్టారు. మనీషా కొయిరాలా 'మార్కెట్'లో వేశ్యగా నటిస్తుంటే, శిల్పాశెట్టి కూడా ఇదే రూట్‌లో మరో చిత్రంలో వేశ్యగా నటిస్తోంది. శిల్పాశెట్టి చేసేపనులు, ప్రవర్తించే తీరు చూసిన బాలీవుడ్ ప్రముఖులకు ఆ పాత్రను ఆమె అద్భుతంగా పోషించగలదని అంటున్నారు.

బోగీలలో ప్రయాణీకుల కేకలు, అరుపులు వినిపిస్తున్నాయి. బరంపురం స్టేషనులో ఓ పెళ్లి బృందం రెండు స్లీపరు బోగీలలో ఎక్కారు. వాళ్లు సుమారుగా వందమంది దాకా ఉన్నారు.

మొత్తం వెయ్యి మంది ప్రాణాలు తన చేతిలో ఉన్నాయి.

ఈ మధ్య జరిగిన బ్రహ్మపుత్ర ఎక్స్‌ప్రెస్ దుర్ఘటన తలచుకుంటే అతనికి ఒళ్ళు గగుర్పొడిచింది.

ఇచ్ఛాపురం దాటిన తర్వాత ట్రాక్‌కు రెండు వైపులా నీలగిరి చెట్లు ఉన్నాయి. అవి చిన్న గాలికే తలలు వంచుకుని ఊగుతాయి.

అవన్నీ ట్రాకుపై పడితే!

సిగ్నల్ ఇవ్వకున్నా ట్రయిను ఆపితే! అన్న ఆలోచన వచ్చేసరికి సత్తిబాబుకి బ్లడ్ ప్రెజర్ పెరిగింది.

అతను గత ఏడు సంవత్సరాలుగా రోజుకు రెండు రకాల బ్లడ్ ప్రెజరు మాత్రలు వేసుకుంటున్నాడు. అసలు ఈ ట్రిప్పుకు రాననుకున్నాడు.

అతని పెద్దమ్మాయి పురుడుకి వచ్చింది. రెండు రోజుల క్రితం. అసలు ఇంటిలో పురుడు ఉందని శెలవు పెట్టాడు! కాని శెలవు మంజూరు చేయలేదు. ఎక్కువ మంది స్టాఫ్ లేకపోతే! రిలీవరు రాకపోతే! శెలవు దొరకదు.


అలాంటి సమయంలో లోకో సిబ్బంది, రైల్వే హాస్పిటల్‌ను ఆశ్రయిస్తారు.

రైల్వే డాక్టర్లు ఉద్యోగులను పరీక్షించి డ్యూటీకి వెళ్లడానికి ఫిట్ సర్టిఫికెట్ ఇస్తారు. లేకపోతే అన్‌ఫిట్ చేస్తారు.

కొంతమంది ఆత్మాభిమానం ఉన్నవారు శెలవు శాంక్షను చేయించుకుంటారు.

సత్తిబాబు రైల్వే హాస్పిటల్‌కు వెళ్లి సిక్ చేయాలనుకున్నాడు. ఎందుకంటే అతని

(18వ పేజీ చూడండి)



## బుల్లితెరపై కరిష్మా

కరిష్మా కపూర్ సహారా టెలివిజన్ వారు నిర్మిస్తున్న ఒక సీరియల్లో నటిస్తోంది. ఇందుకోసం ఆ ఛానెల్ వారు పెద్దమొత్తాన్ని కరిష్మాకు ఆఫర్ చేశారట. రవీనా టాండన్ సినిమా తియ్యడానికి సహారా ఫైనాన్స్ చేస్తోంది. అలాగే మనీషా, పుజాభట్‌ల సినిమాలకు కూడా సహారా ఛానెల్ ఫైనాన్స్ చేస్తోంది. త్వరలో జూహీ చావ్లా సహారా టెలివిజెన్ కోసం ఒక సీరియల్లో నటించ నుంది. ఫ్లాప్ హీరోయిన్లకు సహారా ఇస్తున్న సహకారం నిజంగా గ్రేట్.

పెద్దమ్మాయికి మరో రెండు రోజుల్లో పురుడు వస్తుందని ఘోషా ఆస్పిటల్‌లో లేడీ డాక్టరు చెప్పారు.

ఆ సమయానికి తను దగ్గరుండి రైల్వే హాస్పిటల్లోగాని, లేక ప్రయివేటు నర్సింగు హోమ్‌లో గాని చేర్చాలి. అతనికి ఇద్దరు కుమార్తెలు ఒక అబ్బాయి.

అబ్బాయి ఇంటర్ చదువుతున్నాడు. అతని భార్యకి ఇవన్నీ తెలియవు. మరో అమ్మాయి ఎనిమిది చదువుతోంది. అతని భార్య శకుంతలకు ఎప్పుడూ వంట ఇంటిలో ఉండి కేరేజి అమర్చడం, స్కూలు పిల్లలకు టిఫిను బాక్సులు రడీ చేయడం తెలుసు! బయట ప్రపంచంతో సంబంధం ఉన్న పనులు చెయ్యలేదు. కాబట్టి పురుడు సమయంలో శెలవు పెట్టాడు. కాని ఆ ఫోర్‌మేన్ శెలవు గ్రాంటు చేయలేదు.

రైల్వే డాక్టరు దగ్గరకు వెల్దామనుకునే సరికి కాల్‌బాయ్ వచ్చి కాల్‌షీట్ ఇచ్చాడు.

ఎంత డ్రైవరుగా పనిచేస్తున్నా కాల్ బాయ్ నుండి ఇంజనీరు వరకు అడుగులకు మడుగు లొత్తాలి. లేకపోతే అనుకున్న శెలవు దొరకదు. దానికి తన తోటి ఉద్యోగులే కారణం.

కాల్‌బాయ్‌కు ఇంటిలో లేడని చెప్పవలసిందే! వాడు వచ్చే టైముకు వాకిట్లో కూర్చున్నాడు. ఎంత వేగంగా విశాఖపట్నం వెడితే, అంత వేగంగా సిక్ చేయాలనుకుంటున్నాడు.

అతని కొడుకు ఇంటర్ పరీక్షలు వ్రాస్తున్నాడు. ముందు వేసవిలో ఓ పరీక్ష తప్పాడు.

వాడు హాస్పిటల్‌కు తిరగలేడు. దగ్గర చుట్టాలు ఎవరూ లేరు. లేకపోతే ఫోను చేస్తే బొబ్బిలిలో ఉన్న ఆయన అక్క వస్తుంది.

ఆమె విధవరాలు. ఒంటరిది కాబట్టి ఎవరి

# తుఫాను

(5వ పేజీ తరువాయి)

ఇంట్లో పురుళ్లు, పెళ్లిళ్లు అయినా వెల్తుంటుంది.

ఆమె ఒక్కగా నొక్క కొడుకు మిలటరీలో ఉన్నాడు. కనక సత్తిబాబు ఆమెను తన దగ్గరే వుండమన్నాడు. కాని ఆమె తన పుట్టినిల్లు బొబ్బిలిని విడిచి ఎక్కడికీ వెళ్ళదు.

అప్పుడప్పుడు సత్తిబాబు ఇంటికి వస్తుంటుంది. 'ఎంత వేగంగా విశాఖపట్నం చేరుదునా!' అన్న తలంపులో ఉంటే అంత ఆలస్యం అవుతోంది. అనుకుని సత్తిబాబు చేతికి ఉన్న వాచీ చూశాడు.

ఆరున్నర అవుతోంది.

'మరో మూడు గంటలు గడిస్తే చాలు' అనుకున్నాడు. ఇంటికి వెళ్లి రెస్టు తీసుకుని మర్నాడే ప్రైవేటు డాక్టరు నుండి అయినా సిక్ చేయాలనుకున్నాడు.

తనకు రైల్వే క్వార్టర్సు ఉంది. కనక ప్రయివేటు డాక్టరు దగ్గర సిక్ చేస్తే జీతం దొరకదు. ఎలా అయినా శెలవు గ్రాంటు చేయించుకోవాలి.

నెలకు పది పన్నెండు ట్రిప్పులు విశాఖపట్నంలో బయలుదేరి పలాసా, రాయఘడ వస్తాడు.

మళ్లీ ఇల్లు చేరేసరికి ఇంటిలో ఎవరు, ఎలా ఉంటారో తెలియదు.

తను ఇంటిలో లేనందున కుర్రవాడికి ఇంటర్ పోయింది. వాణ్ని పెద్ద ఇంజనీరుగా, డాక్టరుగా చూడాలనుకున్నాడు.

అతని ప్రక్క క్వార్టర్సులో ఉంటున్న ఆఫీసు సూపరింటెండెంట్ గారికి ఇద్దరు అబ్బాయిలు.

ఆయన ముందు రైల్వేలో జూనియర్ క్లర్క్‌గా జాయను అయ్యాడు. ప్రమోషన్లపై ఆఫీసు సూపరెంటెంటు అయ్యాడు.

గత ఇరవై సంవత్సరాల నుండి అదే క్వార్టర్సులో విశాఖపట్నంలో ఉన్నాడు. వారికి ట్రాన్స్‌ఫర్‌లు ఉండవు. లోకో సిబ్బందికి ప్రమోషన్ ఇస్తే ట్రాన్స్‌ఫర్‌లు చేస్తారు.

కాబట్టి ఇద్దరు పిల్లల్ని మంచి స్కూలులో చదివించ గలిగాడు.

ఒకడిని ఇంజనీరు చేశాడు. మరొకడిని డాక్టరు చేశాడు. అతను రోజు లేవగానే పిల్లల్ని చదివించేవాడు.

మంచి ట్యూషను సెంటర్లకు పంపించేవాడు.

తను ఈ ఇరవై సంవత్సరాలలో రెండు మూడు స్టేషన్లు తిరిగాడు. రెండు మూడు రాష్ట్రాలలో ఉండడం వలన మంచి స్కూలులో మంచి ఎడ్యుకేషను దొరకలేదు పిల్లలిద్దరకు.

అదే ఆంధ్రాలో రెండు స్టేషన్లు తిరిగినా బావుండేది. అసిస్టెంటు డ్రైవరుగా ప్రమోషను వచ్చేసరికి కోరాపుట్ వెళ్లవలసి వచ్చింది. కోరాపుట్‌లో తెలుగు స్కూళ్లు లేవు. సెంట్రల్ స్కూలు ఊరికి దూరంగా ఉంది. విశాఖపట్నంకు ట్రాన్స్‌ఫర్‌కు ప్రయత్నించడం వలన తెలుగు స్కూలులో జాయను చేశాడు. అలా విశాఖపట్నం వచ్చిన తర్వాత కూడా తెలుగు మీడియంలో మామూలు స్కూలులో జాయను చేయవలసి వచ్చింది. మళ్లీ రాయఘడకు ట్రాన్స్‌ఫరు అయింది.


అయినా రాయఘడలో తనొక్కడే ఉండి, కుటుంబాన్ని విశాఖపట్నంలో ఉంచాడు. ముగ్గురు పిల్లల్ని స్కూలుకు పంపించి ఇంటి పనులు చూసుకుని. ఇంటిలో వాళ్లను చదివించే శక్తి అతని భార్యలో లేదు. పిల్లలు చదువు సంధ్యలు ఇలా అయ్యాయి.

పిల్లల్ని సరిగ్గా అదుపులో పెట్టకపోవడం వలన తను ఇంటిలో లేకపోవడం వలన వాళ్ల చదువులకు పెద్ద అగాధం ఏర్పడింది.

ఎంత తెలివైన పిల్లలనైనా వార్ని సరయిన మార్గంలో తీసుకు వెళ్లినపుడే వాళ్లు అభివృద్ధికి వస్తారు. తండ్రి ఇంటిలో లేకపోవడం వలన వాళ్లు పెద్ద చదువులు చదవలేక పోయారు.

వాళ్లు పుస్తకాలు పట్టుకుని కూర్చుంటే చదువుతున్నారు కాబోలు అని అనుకునే పద్ధతి అతని భార్యది.

ఆమె మెట్రిక్ తప్పింది. పెద్దగా చదువుకోలేదు. అయినా ఈ మధ్యన టీ.వి లు వచ్చిన తరువాత పిల్లల చదువులు బాగా తగ్గాయి. దానికి తోడు కేబుల్ కనక్షన్లు మరొకటి!



తను హైస్కూల్లో చదువుకునే రోజుల్లో వేకువనే నాలుగుకు లేచి చదివే వాడు. మరలా సెలవు దినాలలో స్కూల్లోనే గడిపి రికార్డు అంతా కలిపి వ్రాసేవారు క్లాసు పిల్లలు అందరూ.

ఇపుడు ఆరోజులు తలచుకుంటే మనసు అదోలా ఉంటుంది.

బాగా చదువుకున్న వారిలోనే నిరుద్యోగం ప్రభలింది. పోస్టుగ్రాడ్యుయేట్ అయినా ఫస్టు క్లాసు లేనిదే, కాంపిటేషను పరీక్షలలో రేంకు రానిదే ఉద్యోగం లేదు.

అందరకూ ఇంజినీరుంగు సీట్లు రావడం లేదు. ఈ మధ్య వస్తున్న కంప్యూటరు కోర్సులు చేయించాలన్నా మనిషికి ఓ లక్ష ఖర్చు అవుతుంది. దానికీ ఎంట్రన్సు పాసవ్వాలి.

ఇలాంటి పోటీ ప్రపంచంలో బ్రతకాలంటే సత్తిబాబుకు తన ఇద్దరు పిల్లల్ని తలచుకుంటే కళ్లంట నీరు కారుతుంది.

పెద్ద అమ్మాయికి ఎలాగో పెళ్లి చేశాడు. అల్లుడు కూడా రైల్వేలో ఫిట్టరుగా పని చేస్తున్నాడు. అది తన దగ్గర సంబంధం కాబట్టి పెళ్లికి ఎక్కువగా ఖర్చు అవలేదు.

ఇంకా చిన్న పిల్ల పెళ్లికి డబ్బు దాయాలి. డ్రైవర్లందరికి ఇన్‌కమ్ టాక్సు పడుతుంది. కనక రెండు నెలలు జీతాలు అందవు. ఫిబ్రవరి, మార్చిలో పస్తులుండాలి.

కటింగులు పోతే చేతికి అందేవి ఎనిమిది వేలు. అర్బన్ బేంకు నుండి లోను తీశాడు. అది ఇప్పుడు కటింగు అవుతుంది. మనసులో ఇంకా ఏవో ఆలోచనలతో తుఫాను రేగింది.

'సార్! ట్రయిను ఆపేద్దాం!' అన్న సీతారాం కేకతో ఈ లోకానికి వచ్చాడు డ్రైవరు సత్తిబాబు.

ట్రయిను స్పీడు తగ్గించాడు కాని గాలి బాగా వీస్తోంది. డ్యూటీని బాధ్యతగా నిర్వర్తించిన వారికి ప్రభుత్వం అవార్డులు ఇస్తుంది. కానీ తను సిగ్నల్ ఇవ్వకుండా ట్రెయిన్ ఆపితే! మరో స్టేషన్ వచ్చే వరకు ఆగాడు.

తరువాత బారువా స్టేషను వచ్చింది.

అక్కడ కూడా పెనుగాలి వీస్తోంది.

స్టేషను మాస్టారు ప్లాట్‌ఫారంపై నిల్చుని గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు.

కాబట్టి ట్రయిను ముందుకు నడిపాడు.

'సార్ ముందు డౌన్' అన్నాడు అతని అసిస్టెంటు సీతారాం!

'కాషన్ ఆర్డరు ఉందా?'

'లేదు' అన్నాడతను కాషను ఆర్డరును చూస్తూ!

వెనుక ఉన్న గార్డు కూడా జెండా ఊపుతున్నారు. ట్రయిను మరో మూడు కిలో మీటర్లు దాటింది.

బారువా దాటిన తర్వాత ట్రాకు ప్రక్కగా నీలగిరి చెట్లు వరుసలో ఉన్నాయి. రైల్వే వారు క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో వాటిని నాటించారు.

'ఈ పెనుగాలికి అవి ట్రాకు మీద పడితే!' అన్న ఆలోచన అతని బుర్రని తొలచి వేస్తోంది. ఒకవేళ తుఫానుగాలికి ఇంజను ట్రాకు అదుపు తప్పితే!

అలా ఎంతోమంది తన తోటి డ్రైవర్లకు జరిగింది. సుబ్బారావు అనే తనతోటి డ్రైవరు లోకో షెడ్ నుండి ఇంజనును స్టేషనుకు తెస్తున్నప్పుడు ఇంజను అదుపు తప్పితే అతను భయపడి పైకి గెంతాడు. అతని రెండు కాళ్లు తెగి చనిపోయాడు.

డ్యూటీలో ఉన్నప్పుడు ప్రయాణీకుల ప్రాణాలను కాపాడిన ఇద్దరకు రైల్వే వారు అవార్డులు ఇచ్చారు.

ఏది ఏమైనా ఇంజను ఆపి వేయడానికే నిర్ణయించుకున్నాడు.

మరో నిమిషంలో ట్రయిను ఆగింది.

అతను, అతని అసిస్టెంటు ఎదురుగా చూశారు.

ఒక్క క్షణం అతని గుండె ఆగినట్టు అయింది.

ఎదురుగుండా ఉన్న ట్రాకుపై వరుసగా చెట్లు పడి ఉన్నాయి.... గాలి విపరీతంగా వీస్తోంది. చుట్టూ అడవి. ఒక్క మనిషి జాడలేదు.....

తను 'ముందు జాగ్రత్తగా' ఆపాడు లేకపోతే! ఎంతో ప్రమాదం జరిగేది.

వంద గజాలు దాటితే ట్రాకు మీద ఉన్న చెట్లను దాటలేడు.

'అప్పుడు ఇంజను పడుతుంది.'

'దానితో బాటు ట్రయిను పడుతుంది.'

ట్రయినులో ఉన్న వెయ్యి మందిలో ఒక్కరైన బ్రతుకుతారో లేదో అన్న ఆలోచనకు అతని గుండె వేగంగా కొట్టుకుంది.

'చాలా మంచి పని చేశారు సార్. సత్తిబాబు గారు" అన్నాడు అసిస్టెంటు సీతారాం.

వెనుక నుండి గార్డు జెండా పట్టుకుని నడచు కుంటూ డ్రైవరు దగ్గరకు వచ్చాడు.

బోగీలలో ఉన్న ప్రయాణీకులు కూడా వచ్చారు! అందరూ సత్తిబాబును, సీతారాంను కొనియాడారు.

'మా ప్రాణాలు కాపాడారు సార్' అన్నారు.

గాలి ఇంకా వీస్తోంది.

చిన్న చిన్న చినుకులు పెద్ద వర్షంగా మారింది.

అంత వర్షంలో, తడుచుకుంటూ ప్రయాణీకులు తమ బోగీల నుండి దిగి ఇంజను దగ్గరకు వస్తున్నారు.

కొంతమంది కిటికీల నుండి చేతులు వూపుతూ డ్రైవర్‌గార్ని కొనియాడుతున్నారు.

'నేను కంట్రోలుకు ఫోను చేసి వస్తాను' అని గార్డు బయలుదేరాడు.

పెద్ద పెద్ద మామిడి చెట్లు నాలుగు ట్రాకుపై పడి ఉన్నాయి.

తను ట్రయిను ఆపకపోతే వీళ్లందరు ఏమౌతారు? అని అనుకున్నాడు అతను. ఇదీ తన బాధ్యతే అని గుర్తించాడు. అందరి ప్రాణాలు కాపాడినందుకు సంతోషం కలిగింది.

అంతే! అతని మనసులో చెలరేగే తుఫాను చల్లారింది. ❋

## ముద్దులు

తరుణ జీవన యౌవన
తారళ్య మందుగో
అందమాచిన "వశ"కి
వయసు పెట్టిన ముద్దు

నెరికురుల కదలికల
అలవోక మలకలకు
కనుల చాలని చూపు
కైసేతగా ముద్దు

తలిరు పెదవుల తోటి
తడిమేను నిగనిగల
తడిమి పోవాలనే
తపన తీరే ముద్దు

ఎడద ఆశల గుట్టు
విప్పి చెప్పిన చోట
వలపు తలుపులు తట్టి
రాపాడుటే ముద్దు

సిగ్గుచాటున మనసు
మగ్గిపోయిన చాలు
అగ్గలపు నిగ్గుపై
మొసురు వాపిరి ముద్దు

- సాంధ్యశ్రీ